వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, జనవరి 18, 2026



## ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

**మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**


**హైదరాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే) :** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే

- మిగతా 2వ పేజీలో



## మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు జారీ

### 22వ తేదీన ఢిల్లీ లేదా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశం



**అమరావతి జనవరి 17 :** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22వ తేదీన ఢిల్లీ లేదా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని సూచించింది.వైసీపీ హయాంలో 2019 నుంచి 2024 మధ్య ఏపీలో అమలు చేసిన మద్యం పాలసీతో భారీ అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ విస్తృతంగా దర్యాప్తు చేపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసులో పలువురు వైసీపీ నాయకులు, అధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఇందులో విజయసాయి రెడ్డి పేరు కూడా బయటకు వచ్చింది. మద్యం సరఫరాదారులు, డిస్టలరీల నుంచి భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి, ఆ నగదును హవాలా రూపంలో బదిలీ చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. దీంతో మనీలాండరింగ్ కింద విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది.

## బంగ్లాదేశ్‌లో దారుణం.. మరో హిందువు హత్య

**న్యూ ఢిల్లీ జనవరి 17 :** బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం

### జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ :ప్రధాని నరేంద్ర మోడీ



పశ్చిమ బెంగాల్ జనవరి 17: డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అసోం, పశ్చిమ్ బెంగాల్ కు పూర్వ గౌరవం సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమ బెంగాల్ లో ప్రసంగించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని తెలియజేశారు. జూట్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సారి పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుస్తుందని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తుందని అన్నారు. జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ ఇస్తున్నానని.. జనపనారకు ఇచ్చే మద్దతు ధరను రెండింతలు చేశామని మోడీ పేర్కొన్నారు. 11 ఏళ్లుగా జనపనార రైతులను ఆదుకుంటున్నామని, టిఎంసి పాలనలో ప్రజల ఆస్తులు, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మమత బెనర్జీ ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని, అక్రమంగా వలస వచ్చిన ప్రతి ఒక్కరినీ వెనక్కి పంపాలని అధికారులకు సూచించారు. బెంగాల్ ప్రజల రక్షణ కోసం తాము నిలబడతామని, అక్రమ చొరబాటుదారుల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బిజెపి విజయ్ సంకల్ప సమ్మేళనం

### పార్టీ శ్రేణులకు పార్టీ రథసారథి ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం



**హైదరాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే) :** హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఔ మున్సిపాలిటీ ఎన్నికల విజయ్ సంకల్ప సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , బిజెపి శాసనసభా పక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి , బిజెపి శాసనమండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి , ఎంపీలు ఈటల రాజేందర్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , నగేష్ , శాసనసభ్యులు పాయల్ శంకర్ , వెంకటరమణా రెడ్డి , రామారావు పాటిల్ , సూర్యనారాయణ గుప్తా , ఎమ్మెల్సీలు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ , బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు , వేముల అశోక్ , తూళ్ల వీరేందర్ గౌడ్ , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ , మాధవి , సీనియర్ నాయకులు గరికపాటి మోహన్ రావు , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, బిజెపి మోర్చా నాయకులు,

- మిగతా 2వ పేజీలో



# విద్యతోనే ప్రగతి

### పేదరికం నుండి బయటపడటానికి విద్య ఒక్కటే సరైన మార్గం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్, జనవరి 17 (వాయిస్ టుడే):** మహబూబ్ నగర్ జిల్లా విద్యాహబ్‌గా మారుతోందని, పేదరికం నుండి బయటపడటానికి విద్య ఒక్కటే సరైన మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లి ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలి ప్రధానమంత్రి నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు.తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే నేటికీ జీవనాధారంగా నిలుస్తున్నాయని అన్నారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తీసుకురావడం ద్వారా కాంగ్రెస్ దొరల వద్ద ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని గుర్తు చేశారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని గుర్తించాలని సూచించారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత 75 ఏళ్లకు ఈ జిల్లాకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం తనకు దక్కిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాకు సాగునీటి ప్రాజెక్టులతో పాటు అత్యున్నత విద్యాసంస్థలను తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఒక మారుమూల పల్లె నుంచి వచ్చిన తాను, కనీసం మంత్రి కూడా కాకుండానే అందరి సహకారంతో 17 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని.. పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో పేదలకు పంచడానికి ఇప్పుడు భూమి లేని పరిస్థితి ఉందని, అందుకే భూమి కంటే విలువైన విద్యను పేద బిడ్డలకు అందించడమే తన ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, సివిల్స్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే ట్రిపుల్ ఐటీ భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇస్తూ.. కేవలం చదువు మాత్రమే కాకుండా భాషను మెరుగుపరుచుకోవాలని, నిబద్ధత లేని చదువు జీవితానికి ఉపయోగపడదని విద్యార్థులకు హితబోధ చేశారు. ఎంత ఎదిగినా తల్లిదండ్రులను గౌరవించడం మర్చిపోవద్దని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. తన బాల్యం, చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. సమాజంలో గౌరవం పెరగాలన్నా, సమస్యలకు పరిష్కారం దొరకాలన్నా చదువు మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని వారితో ముచ్చటించారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తమకు ఎంతో స్ఫూర్తినిస్తోందని విద్యార్థులు అనగా, మీరు కూడా లక్ష్యాలను నిర్దేశించుకుని శ్రమిస్తే అత్యున్నత పదవులను అధిరోహిస్తారని వారిలో ధైర్యాన్ని నింపారు. మహబూబ్ నగర్ జిల్లాలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అనేది ఈ ప్రాంత విద్యా ముఖచిత్రాన్ని మార్చే గొప్ప నిర్ణయమని విశ్లేషకులు భావిస్తున్నారు. పాలమూరు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విద్యా సంస్థలను జిల్లాకు తీసుకురావడంలో రేవంత్ రెడ్డి విజయవంతమయ్యారని సభకు హాజరైన జనం హర్షం వ్యక్తం చేశారు. విద్యా మన సమస్యలకు పరిష్కారం చూపుతుందన్న సీఎం మాటలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తించాయి.

## గ్రేటర్ హైదరబాద్ జనరల్

### తెలంగాణలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రిజర్వేషన్ల ఖరారు



**హైదరాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే) :** తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా 121 మున్సిపాలిటీలు , 10 మున్సిపల్ కార్పొరేషన్లకు రిజర్వేషన్లను ఖరారు చేసింది.

**మొత్తం 10 కార్పొరేషన్లకు గాను రిజర్వేషన్లు**

మహబూబ్‌నగర్ బీసీ (మహిళ)
మంచిర్యాల బీసీ (జనరల్)
కరీంనగర్ బీసీ (జనరల్)
కొత్తగూడెం ఎస్టీ (జనరల్)
రామగుండం ఎస్సీ (జనరల్)
నిజామాబాద్ అన్‌రిజర్వ్‌డ్ (మహిళ
వరంగల్ అన్‌రిజర్వ్‌డ్ (మహిళ)
ఖమ్మం అన్‌రిజర్వ్‌డ్ (మహిళ)
సిద్దిపేట అన్‌రిజర్వ్‌డ్ (మహిళ)
గ్రేటర్ హైదరాబాద్ అన్‌రిజర్వ్‌డ్ (జనరల్)

మొత్తం 121 మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లను ఖరారు చేశారు. 121 మున్సిపాలిటీల్లో 31.4% కోటా కింద 38 స్థానాలను బీసీలకు కేటాయించారు. ఇందులో 19 స్థానాలు బీసీ మహిళలకు, 19 స్థానాలు బీసీ జనరల్ కు ఉన్నాయి.






## ప్రభుత్వం పిచ్చోడు చేతిలో రాయిలా మారింది

### విధ్వంస ప్రణాళికలతోనే ముందుకు పోతున్న రేవంత్: కేటీఆర్

**హైదరాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే) :** చారిత్రకంగా హైదరాబాద్--సికింద్రాబాద్ జంట నగరాలుగా పెద్ద నగరంగా విస్తరించాయి. ఈ రెండు నగరాలు ప్రపంచవ్యాప్తంగా జంట నగరాలుగా పేరుపొందాయి. గతంలో పుస్తకాల్లో చదువుకున్న తుగ్లక్ గురించి ఈరోజు అందరికీ కనిపిస్తున్నది. తుగ్లక్ పాలన అంటే ఎట్లా ఉంటుందో రేవంత్ రెడ్డిని చూసి అర్థం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్ దగ్గర మీడియాతో అయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిచ్చోడు చేతిలో రాయిలా మారింది. ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చావు. హామీల అమలును పక్కనపెట్టి కేవలం పేర్లు మార్చడంపైనే ఫోకస్ పెట్టాడు. మొదట టీఎస్ తీసేసి టీజీ అన్నారు.

- మిగతా 2వ పేజీలో

## సమ్మక్క సారలమ్మ జాతర ప్రాశస్త్యం

### సిద్ధమైన గద్దెల ప్రాంగణం.. రేపే ప్రారంభ ఉత్సవం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. అందుబాటులో ఉన్న సమాచారం అనుసరించి, ఈ జాతర యొక్క ప్రాశస్త్య మేమనగా 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.

ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి

2లో

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం 18 జనవరి 2026

# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి,అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారు. ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం. ఆయన ఆధ్వర్యంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామేమో. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకి వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతుంది. కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. బీజేపీని అత్యధిక మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను అప్పగిస్తే... కిషన్ రెడ్డి, రామచంద్రరావు, నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి ఆయా మున్సిపాలిటీలకు అధిక నిధులు తెస్తాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వెళుతుంటే... మజ్లిస్ తో కలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ మతం పేరుతో ఎన్నికల్లో వెళ్లాలని చూస్తున్నాయి.



## ఘనంగా బిజెపి విజయ్ సంకల్ప సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి)

తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు పార్టీ రథసారధి ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది.తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.రానున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు 52 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో ఒక వంతు హైదరాబాద్‌లో, మరొక వంతు గ్రామీణ ప్రాంతాల్లో, మూడో వంతు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నివసిస్తున్నారు.మన భవిష్యత్తు బాగుండాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. పట్టణాలు అభివృద్ధి చెందాలంటే, పేదలకు ఇండ్లు రావాలంటే, ఆరోగ్య భద్రత కావాలంటే- అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల ద్వారానే సాధ్యం. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోంది.ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదు? ఫసల్ బీమా యోజనను ఎందుకు అమలు చేయడం లేదు? కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఇటీవల కేరళలోని త్రివేండ్రం రాజధానిలో కమ్యూనిస్టు అడ్డాలో కాషాయ జెండాను ఎగురవేశాం. వందలాది బిజెపి కార్యకర్తల త్యాగాల ఫలితంగా అక్కడ కాషాయ జెండా ఎగిరింది.అదేవిధంగా మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించింది. 29 మున్సిపల్ కార్పొరేషన్లలో 25 కార్పొరేషన్లను బిజెపి కైవసం చేసుకుంది. అలాగే తెలంగాణలోనూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు ఆదరణ చూపాలని కోరుతున్నాను.మేము సేవ కోసమే వచ్చాం. ప్రజల పక్షాన నిలుస్తాం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడతాం. అందుకే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నానన్నారు.

## అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు..

### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే) :** అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు..రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. గత ప్రభుత్వం ఇదే పనిచేసింది ఈ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుంది.శనివారం మీడియా తో మాట్లాడుతూ జనాభా మార్చడం, బౌండరీలు మార్చడంతో గెలవాలని ప్రయత్నం చేయడం వృధా ప్రయాస అని,సికింద్రాబాద్ పేరును ఎవరు తక్కువ చేయకూడదు అలా అని మల్లజిగిరిని కూడా తక్కువ చేయవద్దన్నారు.మల్కాజ్గిరి పార్లమెంటు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం. ఇప్పుడు మల్కాజ్గిరి కార్పొరేషన్ లో ఉన్న కార్పొరేటర్లందరూ మల్కాజ్గిరి జిల్లాకు చెందినవారే. దీనిని సికింద్రాబాద్లో కలపాలి అనడం సరికాదు. సికింద్రాబాద్ చరిత్ర, గ్లామర్, గొప్పదనానికి నేను వ్యతిరేకం కాదు. కానీ మల్కాజిగిరి పేరు మార్చమనడం సరికాదు. మార్చాలి అనే వారు అనాడు అధికారంలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు సికింద్రాబాద్ పేరు జిల్లాకు పెట్టమని అడగలేదు ? ఆనాడు ఎందుకు చేయలేదు అని అడుగుతున్న. ఈ ద్వంద ప్రమాణాలు సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే రెండేళ్లయిన మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో పాత బకాయిలను చెల్లించలేకపోయింది. మా దగ్గర ఒక్క రూపాయి లేదు బ్యాంకు దగ్గరకు అప్పు కు వెళ్దామంటే దొంగల లెక్క చూస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రిగానే చెప్పారు. నన్ను కోసిన రూపాయి లేదు అంటున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్కు ఓటు వేసినా ఇవ్వడానికి డబ్బులు లేవు. ఇప్పుడు పట్టణాల్లో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉంది. బిఆర్ఎస్ అక్కడ లేదు, ఇక్కడా లేదు.. వారిది కత్తి కాదు నెత్తి కాదు. వారికి ఓటు వేసినా ఒరిగేది లేదు. మున్సిపాలిటీలు బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీ గెలవాలని భావన ప్రజల్లో ఉంది. ఎవరెన్ని మాటలు చెప్పిన రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా

# మొదటిసారి ముంబైలో బీజేపీ పీఠం

**ముంబై, జనవరి 17, (వాయిస్ టుడే):** మూడు దశాబ్దాల తర్వాత ముంబై రాజకీయాల్లో పెను మార్పు వచ్చింది. దేశంలోని అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (దీవీజ) ఇప్పుడు బీజేపీ పాలనలో ఉంది. మహా యుతి కూటమి మెజారిటీ మార్కును దాటింది. ముంబైలో తొలిసారిగా మేయర్ పదవిని చేపట్టే స్థితికి బీజేపీ చేరుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా తన పనితీరుతో గౌరవాన్ని కాపాడుకున్నారు. మరోవైపు, ఠాక్రే సోదరులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, అయితే అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ాా×వీ×వీ అందరినీ ఆశ్చర్యపరుస్తూ దూసుకుపోయింది.227 మంది సభ్యులున్న దీవీజ సభలో మెజారిటీ సాధించడానికి 114 సీట్లు అవసరం. శుక్రవారం నాడు మహా యుతి ఈ సంఖ్యను దాటగలిగింది. బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకుంది. ఈ విధంగా, కూటమి స్వల్ప ఆధిక్యాన్ని కలిగి ఉంది, అయితే పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి బీజేపీ షిండే వర్గంపై ఆధారపడవలసి ఉంటుంది.



**బీజేపీకి ముంబై మేయర్ పదవి**

బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ముంబై మేయర్ బీజేపీకి చెందినవారేనని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పదవి కంటే ముంబై ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తనకు ముఖ్యమని అన్నారు. అయితే, షిండే వర్గం ముఖ్యమైన పదవులను, ముఖ్యంగా స్టాండింగ్ కమిటీని కోరుకునే అవకాశం ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన రాజ్ ఠాక్రే నేతృత్వంలోని వీచీ కలిసి 71 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ వర్గం 65 సీట్లు, వీచీ 6 సీట్లు గెలుచుకున్నాయి. దాదర్, పరేల్, లాల్‌బాగ్, వర్లీ, శివ్డీ వంటి ముంబైలోని సాంప్రదాయ మరాఠీ ప్రాంతాల్లో ఠాక్రే కుటుంబం పట్టు నిలుపుకుంది. వర్లీలో షిండే వర్గం అభ్యర్థి ఓడిపోయారు. అయితే, థానే, నవీ ముంబై వంటి ప్రాంతాల్లో ఈ కూటమి ప్రభావం చూపించలేకపోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత ఏక్‌నాథ్ షిండే బీజేపీకి బలమైన మిత్రుడిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకోగా, ఠాక్రే వర్గం కంటే తక్కువ సీట్లు వచ్చాయి, కానీ అధికారం తాళం చెవి మాత్రం వారి చేతుల్లోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది అజిత్ పవార్ రాజకీయ ప్రాముఖ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది.ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ వీ×వీ అత్యంత ఆశ్చర్యకరమైన పనితీరు కనబరిచింది. పార్టీ తన సీట్లను 2 నుంచి 8కి పెంచుకుంది. మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీ×వీ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌కు భారీ నష్టం కలిగించాయి. ఓవైసీ చేసిన వ్యాఖ్యల ప్రభావం మైనారిటీ ఓట్లపై పడిందని భావిస్తున్నారు.ఈసారి కాంగ్రెస్ మహా వికాస్ అఘాడి నుంచి విడిపోయి ఎన్నికల్లో పోటీ చేసింది. పార్టీ 24 సీట్లు గెలుచుకుంది, ఇది 2017తో పోలిస్తే తక్కువ. కూటమితో సంబంధం లేకుండా ఉండటం ద్వారా ఉత్తర భారతీయ, ముస్లిం ఓట్లను కాపాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే, ాా×వీ×వీ ఆధిక్యం కాంగ్రెస్‌కు కూడా నష్టం కలిగించింది.



# ప్రభుత్వం పిచ్చోడు చేతిలో రాయిలా మారింది

(మొదటి పేజీ తరువాయి)

అ తర్వాత తెలంగాణ తల్లిని మార్చారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను తీసేశారు. అధికార చిహ్నం నుంచి కాకతీయ కళా తోరణాన్ని, చార్మినార్ను తీసివేశారు. వీటన్నిటి వలన ప్రజలకు ఏమాత్రం లాభం జరిగిందో ప్రభుత్వం చెప్పాలి. ఇలాంటి పిచ్చి పనులు తుగ్లక్ పనులు తప్పించి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని అన్నారు.

ప్రజల దగ్గరికి పాలన పోవాలని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వికేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారు. కొత్త గ్రామాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలను ఏర్పాటు చేశారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారు. హైదరాబాదులోనూ వార్డులను, జోన్లను పెంచడం జరిగింది. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగింది. హైదరాబాద్--సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వ చిహ్నాలు. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లక్ నిర్ణయం వలన సికింద్రాబాద్కు చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉంది. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రజలంతా సంఘటితమై, మా పార్టీని ఆహ్వానించడం జరిగింది. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వారే. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలి అని సికింద్రాబాద్ ప్రజలు పోరాటం చేస్తున్నారు. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను, ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చెరిపివేయడం కోసం కాదని అన్నారు.

అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి, ప్రజలకు మంచి చేయాలని. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి చేయడం లేదు. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. ఒక్క రోడ్డు కూడా వేయలేదు. ఇక ఇల్లు కూడా కట్టలేదు. కానీ నగరం మొత్తం తన విధ్వంస ప్రణాళికలతోనే ముందుకు పోతున్నాడు. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు. ప్రజల కోరిక మేరకు, ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాము. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని, కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్లను, పార్టీ సీనియర్ నాయకులను, సాధారణ ప్రజలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.

ఇంత అరాచకంగా, అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి --- అధికారం శాశ్వతం కాదు అని. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగడు రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని చెరిపివేసే ప్రయత్నం మానుకోవాలి. ఈరోజు శాంతి ర్యాలీని భగ్నం చేశామని చెప్పి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందవచ్చు. కానీ ఇది తాత్కాలికం మాత్రమే. రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే మా హక్కును కచ్చితంగా ఉపయోగించుకుంటూ మరోసారి కోర్టుకు వెళ్లి శాంతి ర్యాలీని నిర్వహించుకుంటాం. కేవలం శాంతి ర్యాలీ మాత్రమే కాకుండా, అనేక ఇతర కార్యక్రమాలతో సికింద్రాబాద్ ప్రజల పోరాటానికి అండగా ఉంటామని అన్నారు. మరోసారి తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సికింద్రాబాద్ను మరొక జిల్లాగా మారుస్తాం. ప్రజల ఆకాంక్షల మేరకు వారి డిమాండ్లన్నింటిని రాబోయే మా ప్రభుత్వంలో నెరవేర్చడం జరుగుతుంది. ఫ్యూచర్ లేని ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ కడతామని అంటున్నాడు. 10 సంవత్సరాల తర్వాత ఉన్న జిల్లాలను తీసివేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నాడు. చిన్న జిల్లాలతో ప్రజల దగ్గర అధికారులు వస్తే రేవంత్ రెడ్డికి ఉన్న నొప్పి ఏమిటో అర్థం కావడం లేదు. రాష్ట్ర సచివాలయం కంటే గొప్పగా కట్టుకున్న సమీకృత కలెక్టరేట్ల ద్వారా ప్రజలకు పాలన అందుతుంటే రేవంత్ రెడ్డికి ఏం సమస్య ఉందో అర్థం కావడం లేదని అన్నారు.

ఈరోజు వేలాది మందిని ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. వారందరినీ వెంటనే భేషరతుగా విడుదల చేయాలి. ఎక్కడికక్కడ ప్రజలను అరెస్టు చేయడం, ప్రజలకు నిరసన తప్ప లేకుండా చేయడమే ప్రజాపాలన అని ప్రశ్నించారు.

తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై రాహుల్ గాంధీ స్పందించాలి. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఆయన గుర్తించాలి. ఇంత దారుణంగా, అక్రమంగా, అన్యాయంగా వ్యవహరించడమే రాజ్యాంగ స్ఫూర్తి అనే విషయాన్ని రాహుల్ గాంధీ చెప్పాలని అన్నారు.



## మళ్లీ నోరుపారేసుకున్న డొనాల్డ్ ట్రంప్


### భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయం చేసినట్లు కామెంట్స్

**హైదరాబాద్, జనవరి 17, :(వాయిస్ టుడే):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన సైనిక ఘర్షణను ఆపడంలో తాను కీలక పాత్ర పోషించానని, తద్వారా లక్షలాది మంది ప్రాణాలను కాపాడానని పేర్కొన్నారు. ఫ్లోరిడాలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం నాడు ఫ్లోరిడాలో మాట్లాడుతూ ట్రంప్ మాట్లాడుతూ, అమెరికా ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో అనేక శాంతి ఒప్పందాలను కుదుర్చుకుందని అన్నారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణను ఆపిన ఘనత తనకు దక్కిందని చెప్పారని ఆయన పేర్కొన్నారు.పాకిస్తాన్ ప్రధాని తనతో మాట్లాడుతూ భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపి కనీసం ఒక కోటి మంది ప్రాణాలను కాపాడారని చెప్పారని ట్రంప్ అన్నారు. ఇది తనకు గౌరవంగా భావిస్తున్నానని ట్రంప్ అన్నారు.ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో అమెరికా ఎనిమిది శాంతి ఒప్పందాలు కుదుర్చుకుందని అమెరికా అధ్యక్షుడు అన్నారు. గాజాలో యుద్ధం ముగిసిందని, పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొందని, ఇది ఇంతకు ముందు అసాధ్యమని భావించారని కూడా ఆయన పేర్కొన్నారు.అణు ఆయుధాలు కలిగిన భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అమెరికా సహాయపడిందని ట్రంప్ అన్నారు. ఆయన ప్రకారం, రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడం ఒక గొప్ప విజయం. ట్రంప్ ఈ వాదన చాలాసార్లు చేశారు. గత ఏడాది మే 10 నుంచి ఇప్పటివరకు, ఆయన దాదాపు 80 సార్లు భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణను ఆపానని చెప్పారు.

**మార్చి నుంచి మొదలై...**

మార్చి 10న ట్రంప్ మొదటిసారిగా సోషల్ మీడియాలో ప్రకటిస్తూ, అమెరికా మధ్యవర్తిత్వంలో జరిగిన రాత్రిపూట చర్చల తర్వాత భారత్, పాకిస్తాన్ ఘర్షణను ఆపడానికి అంగీకరించాయని అన్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఏ సమస్యపైనైనా మూడో దేశం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించమని భారత ప్రభుత్వం చెబుతూనే ఉంది. ట్రంప్ చేసిన వాదనలను భారత్ గతంలోనూ తోసిపుచ్చింది.

# సమ్మక్క సారలమ్మ జాతర ప్రాశస్త్యం



(మొదటి పేజీ తరువాయి)

నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈసారి 2026 లో జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28-01-2026 నాడు కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29-01-2026 సమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గద్దెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు.

# ఏప్రిల్‌లో తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం

# రాష్ట్ర అధ్యక్ష కమిటీ ఎన్నికలు







హైదరాబాద్/సిద్దిపేట, జనవరి 16 (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్ష కమిటీ ఎన్నికలు ఏప్రిల్ నెలలో బ్యాలెట్ పద్ధతిలో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు జరుగుతాయి అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా, మండల, గ్రామ స్థాయి సంఘాల అధ్యక్ష కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించబడతాయని వెల్లడించారు.

గ్రామ సంఘాలు, మండల సంఘాలు, జిల్లా సంఘాల సభ్యులు మరియు కుల బాంధవులు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఎలక్షన్ కమిటీ ఏర్పాటు

సంఘం బై లా ప్రకారం, త్వరలోనే కుల పెద్దలతో ప్రత్యేక ఎలక్షన్ కమిటీ ఏర్పాటు చేసి, వారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తారు అని తెలిపారు. ఎలక్షన్ కమిటీ ద్వారా గ్రామ, మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల పూర్తి డేటా సేకరణ అనంతరం ఎన్నికల షెడ్యూల్, నిబంధనలు అధికారికంగా ప్రకటించబడతాయని స్పష్టం చేశారు.

## పదవీకాలం & అర్హతలు

మున్నూరు కాపు పటేల్ సంఘం బై లా ప్రకారం, రాష్ట్ర అధ్యక్ష కమిటీ పదవీకాలం 5 సంవత్సరాలు

కులానికి సేవ చేయాలనుకునే ప్రతి అర్హుడైన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. పోటీదారులు మూడు తరాల వంశావళి వివరాలు సమర్పించాలి

స్వగ్రామ మున్నూరు కాపు సంఘం నుండి కుల ధృవీకరణ పత్రం తప్పనిసరి

## పోటీకి ఉండే పదవులు

రాష్ట్ర అధ్యక్షుడు
జనరల్ సెక్రటరీ
కోశాధికారి
ఉపాధ్యక్షులు
సెక్రటరీ
జాయింట్ సెక్రటరీ. ఈసీ సభ్యులు

రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేసే వారు బై లా ప్రకారం ప్యానెల్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే ఇండిపెండెంట్ ప్యానెల్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

## కుల ఐక్యతే లక్ష్యం

ఈ ఎన్నికల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, కేవలం కుల అభివృద్ధి, ఐక్యత, భవిష్యత్ తరాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. ఎలక్షన్ కమిటీ డేటా సేకరణకు వచ్చే బృందాలకు అందరూ సహకరించి, కులాభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని కోరారు. ఈ సంఘటిత ప్రయత్నాల ద్వారా ప్రస్తుతం ఐదవ స్థానంలో ఉన్న మన కులాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## త్వరలో బై లా మేనిఫెస్టో

త్వరలోనే ఎన్నికల కమిటీ ద్వారా మున్నూరు కాపు పటేల్ సంఘం బై లా నిబంధనలు మరియు మేనిఫెస్టోను అధికారికంగా ప్రకటిస్తామని, కులం పేరు చెప్పుకొని సేవ చేయాలనుకునే వారు ధైర్యంగా పోటీ చేసి గెలవాలని పిలుపునిచ్చారు.




## చిన్నారులు, మహిళల భద్రతకు పెద్దపీట

### డీసీపీ సృజన కరణం

శేరిలింగంపల్లి, జనవరి 17 (వాయిస్ టుడే): మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 16 తారీకు వరకు విస్తృత చర్యలు తీసుకున్నామని విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్–XIIలో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో 50 జెజె చట్టం కేసులు నమోదు చేసి 226 మంది పిల్లలను, అంటే 220 మంది బాలురను మరియు 06 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు. సైబరాబాద్ షీ టీం బృందాలు గత వారంలో మొత్తం 139 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 29 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 28 పెట్టి కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 19 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 13 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు.

సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 2802 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ సహాయం కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

## చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు చేయాలి

### - కొలన్ హన్మంత్ రెడ్డి వినతి



కుత్బుల్లాపూర్ జనవరి 17( వాయిస్ టుడే): శ్రీరామ్ నగర్ పరిధిలోని రోడమేస్త్రి నగర్--బి ఉన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చర్చి ప్రతినిధులు వినయపూర్వకంగా కోరారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో క్రమం తప్పకుండా ఆరాధన సేవలు, ప్రార్థన సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, అయితే ప్రస్తుతం చర్చి ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత నెలకొందని వారు వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రమై, చర్చి సభ్యులు మరియు సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయడం ద్వారా చర్చి యొక్క ప్రాథమిక నీటి అవసరాలు తీరడమే కాకుండా, సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 600 మందికి పైగా ప్రజలకు కూడా ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.వినతిని సానుకూలంగా స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి బోరుబావి మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్, అజయ్, బి.ప్రేమ్ దాస్, ఎం.నూకరాజు, ఎం.సుకుమార్, ఆర్.శంకర్, ఆర్.శివరాజ్, మల్లికార్జున, సాల్మన్, ఏసు, దేవదాస్, మరియాల మహేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 167వ వారం అన్నదానం

శేరిలింగంపల్లి, జనవరి 17 (వాయిస్ టుడే): హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 167వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హెూప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హెూప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2455 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హెూప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తానాని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ సభ్యులు వి. విష్ణు, మారం ప్రసాద్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్ కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుత ర్యాలీని అడ్డుకొని అరెస్టు చేయడం అప్రజాస్వామికం

### ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్, జనవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడట కొరకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో శాంతియూత ర్యాలీ నిర్వహిస్తుంటే పోలీసులు ర్యాలీని అడ్డుకొని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సికింద్రాబాద్ బచావో పేరిట శాంతియుత నిర్వహించిన ర్యాలీ కి బయలుదేరిన బిఆర్ఎస్ యువ నాయకుడు జయసింహ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి వారిని అంబర్పేట్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వంగా పాలను కొనసాగిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ఇందిరమ్మ పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ఈ పాలనలో శాంతియుతంగా ర్యాలీకి అవకాశం కూడా లేదా అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ,డివిజన్ ప్రెసిడెంట్లు ఎం రాకేష్ కుమార్, వై శ్రీనివాస్, శంకర ముదిరాజ్, వల్లాల శ్యామ్ యాదవ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీధర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, దిన దయాల్ రెడ్డి, కార్యదర్శులు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మహెూత్సవాలు

**ఆటో డ్రైవర్స్ అస్మత్ జాగ్రత్త**

**ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దు**

**ప్రతి ఒక్కరూ హెల్మెట్ కంపల్సరిగా ధరించాలి**



కుత్బుల్లాపూర్ జనవరి 17(వాయిస్ టుడే): డిప్యూటీ కమిషనర్ దుండిగల్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ గండి మైసమ్మ చౌరస్తాలో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, డిసిపి ఎన్ కోటిరెడ్డి, దుండిగల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాల్ రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ త్రివేణి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పౌరులందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం తమ విధిగా ఉండాలని, వెహికల్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పౌరుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# ఉన్నత విద్యాసంస్థల్లో ప్రజాస్వామ్యం అమలు కోసం పోరాడుదాం...

## కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి..

సికింద్రాబాద్, జనవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): దళిత బహుజన విద్యార్థులకు బలిపీఠాలుగా మారుతున్న ఉన్నత విద్యాసంస్థల్లో ప్రజాస్వామ్యం అమలు కోసం పోరాడుదాం అని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రోహిత్ వేముల అమరత్వానికి 10 ఏళ్ల సందర్భంగా ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య అధ్యక్షతన కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ కే శ్రీనివాసులు, హైకోర్టు అడ్వకేట్ రఘునాథ్, ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కే వై రత్నం ప్రొఫెసర్ జి విజయ్ లు ముఖ్యులు గా పాల్గొని మాట్లాడారు. విశ్వ విద్యాలయాల్లో కుల అణిచివేత, విద్యార్థి ఉద్యమాలు, రోహిత్ చట్టం ఆవశ్యకత అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు సామాజిక సమస్యలను పరిష్కరించడానికి ప్రజాస్వామిక విలువలను సమాజంలో పెంపొందించడానికి నెలకొల్పబడ్డాయి. కానీ ఈనాటి పాలకులు విశ్వవిద్యాలయాలను నాశనం చేసి ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారన్నారు. రోహిత్ వేముల సమస్యలను బాధిత దళిత బాధిత విద్యార్థులను నిందితులుగా మార్చడమే కాదు అసాంఘిక శక్తులుగా ముద్ర వేసి శిక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. తరతరాలుగా దళిత బహుజనులకు విద్య నిరాకరించారనీ, 8వ దశకం తర్వాత రాజ్యాంగ పాలాల వల్ల మహనీయులు కృషి కృషి ఫలితంగా వచ్చిన విద్యా అవకాశాలను నాశనం చేయడమే కాదు కుల అనిచివేతలకు హింసలకు పాల్పడుతున్నారన్నారు. ఉన్నత విద్యాసంస్థలు అగ్రకుల బ్రాహ్మణీయ వాదులకు కేంద్రాలుగా మారాయి వాటిని సమతా కేంద్రాలుగా మార్చాలన్నారు. ఈ దేశంలో పూలే అంబేద్కర్లను పరిచయం చేసింది అమెరికన్ ప్రొఫెసర్లు అందులో వారు మహిళలు ఊరులోని వెలివాడ లాగానే విశ్వవిద్యాలయంలో కూడా వెలువాడాలు ఉన్నాయని రోహిత్ వేముల జాతికి తెలియజేశాడనీ చెప్పారు. నేటి పాలకులు




విశ్వవిద్యాలయాల్లో పరిశోధన శాస్త్రీయ విద్యను కొనసాగి కొనసాగే పరిస్థితులను విధ్వంసం చేస్తున్నారనీ, విద్య ద్వారా ఏర్పడే ప్రశ్నించే తత్వం పోరాడే తత్వం విద్యార్థులలో వస్తుందని దాని నేటి పరిస్థితుల్లో సహించలేరని అసహ్యం ప్రదర్శిస్తూ అణిచివేత చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు. విద్యాసంస్థల్లో కొనసాగుతున్న కులానికి వివక్షలకు వ్యతిరేకంగా రోహిత్ చట్టం అవసరం ఉందని దానికోసం పౌర సమాజం పౌర సంస్థలు ప్రజా సంఘాలు సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో దళిత ప్రజాసంఘాల నేతలు ప్రొఫెసర్లు మేధావులు, జి సరోజన, రాష్ట్ర అధ్యక్షులు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఎర్ర మోహనకృష్ణ, రాష్ట్ర ప్రధాన రాష్ట్ర కోశాధికారి జే చక్రవర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ నగర్ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ పరిసరాల్లో అక్రమ ఆక్రమణల తొలగింపుకు హామీ

కూకట్‌పల్లి, జనవరి 17(వాయిస్ టుడే) : గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూకట్ పల్లి నియోజకవర్గం జంట సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. గంగాధర్ శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాలనీ నివాసితులు డీసీ గంగాధర్ ను మర్యాదపూర్వకంగా సన్మానించి, రమ్య గ్రౌండ్ చుట్టూ అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్డులు, డబ్బాలు తొలగించాలంటూ వినతిపత్రం అందజేశారు. గ్రౌండ్ ముందు మరియు చుట్టుపక్కల కొంతమంది అక్రమంగా షెడ్డులు ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహించడం వల్ల స్థానిక నివాసితులు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. కొందరు అక్రమ నిర్మాణాలను అద్దెలకు ఇచ్చి అక్రమ లాభాలు పొందుతున్నారని కూడా డీసీ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న డిప్యూటీ కమిషనర్ బి. గంగాధర్ సానుకూలంగా స్పందించి అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఎవరూ మళ్లీ ఆక్రమణలకు పాల్పడకుండా కఠిన చర్యలు చేపడతామని, రమ్య గ్రౌండ్ పరిసరాలను శుభ్రంగా, సురక్షితంగా ఉంచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, షేక్ మహబూబ్, రాచకొండ భాస్కర్, అరవింద రెడ్డి, సూర్యనారాయణ, జనగాం సురేష్ రెడ్డి, గోలి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూసాపేట్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### రూ. 1,22,450/- నగదు,

### 13 సెల్‌ఫోన్లు స్వాధీనం, కేసు నమోదు

కూకట్ పల్లి, జనవరి 17(వాయిస్ టుడే): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో మూసాపేట్ ప్రాంతంలోని హెచ్.నెం.12-7-62/3 ఇంటి పైన కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం కూకట్ పల్లి పోలీసులకు అందింది. ఈ సమాచారంతో స్పందించిన కూకట్ పల్లి ఎస్సై శ్రీనివాస్ బాబు పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుండి రూ. 1,22,450/- నగదు, 6 సెట్ల ప్లేయింగ్ కార్డులు, అలాగే 13 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ..

పటాన్చెరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ కేంద్రంగా ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలలో..తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్చెరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల పోటీలలో విజేతలుగా నిలిచి.. గుడివాడలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాక్ సూట్లు, షూస్, ప్రయాణపు ఖర్చులను సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమారి, రవి, మల్లికార్జున, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల దండయాత్రతో అస్తవ్యస్తమైన జనజీవనం

### - చెరువుల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలి



కూకట్ పల్లి, జనవరి 17(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట డివిజన్ పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దోమలు ఇంట్లో నుండి బయటకు రాలేని పరిస్థితి ముఖ్యంగా దోమకాటు వలన చిన్నారులు వృద్ధులు అస్వస్థలకు గురవుతున్నారు కూకట్పల్లి చుట్టుపక్కల ఉన్న చెరువులు మురికి కూపాల్ల తయారవడం అందులో గుర్రపుడెక్క పేరుకుని క్రికెట్ మైధానంలా పచ్చగా తయారయి దోమలకు చక్కటి నివాస స్థలం కావడం దీనికి ప్రధాన కారణం. గతంలో కనీసం గుర్రపు డెక్క తొలగించి చెరువులో గంబుచి చేపలను వదిలడం చెరువుల దగ్గర మందులు పిచికారి చేయించడం జరిగేది స్థానిక శాసనసభ్యుడి సహకారంతో బోట్లు పెట్టి మరి గుర్రపుడెక్క తొలగించేవారు గత 2 సంవత్సరాలుగా అటువంటి ప్రయత్నాలు లేవు అసలు అధికారులు ఈ సమస్యనే గుర్తించకపోవడం గమనార్హం. కాముని చెరువు,మైసమ్మ చెరువు రంగదాముని చెరువుల చుట్టు దట్టమైన అటవి ప్రాతంలా ఉండటం మూలనా దోమలు అది దాటి వచ్చేవికాదు కాని ఇప్పుడు ఈ ప్రాంతమంతా బహుళ అంతస్తుల నివాసస ముదాయాలకు అనుమతులు ఇవ్వడం దట్టమైన వృక్షాలను తొలగించడం ద్వార ఆ సంస్థలే నిర్మించి విక్రయించిన గృహాలలో నివాసం ఉడలేని పరిస్థితి. ప్రస్తుతం ఈ చెరువులను అనుకుని ఆకాశాన్ని అంటే బహుళ అంతస్తులు వేలకొద్దీ నిర్మాణాలు జరుగుతున్నాయి వారి రంగు రంగు బ్రోచర్లతో జూబ్లీహిల్స్ కు అనుసంధానం మా వెంచర్ అని భ్రహ్మండమైన అంగులు సౌకర్యాలు అని విక్రయాలు కాని అవన్ని బాగానే ఉన్నాయి కాని దోమలు వీటన్నింటినీ డామినేట్ చేస్తున్నాయి అనేది కూడా ఈ సంస్థలు గుర్తించాలి. 30వ అంతస్తులో తలుపులు కిటికీలు వేసుకన్న దోమలు మూకుమ్మడి దండయాత్ర చేస్తూనే ఉన్నాయి. ఈ దోమల వలన అందమైన ఆహ్లాదకరమైన కమ్యూనిటీలలో తిరగలేని పరిస్థితి సాయంకాల సమయంలో కమ్యూనిటీలో పార్కులు పిల్లల ఆటస్థలాలు వేటికి కూడా కిందకు రాలేని పరిస్థితి సాధారణంగా గేటెడ్ కమ్యూనిటిలలో ప్రతి రోజు దోమలమందు, పొగ కొడుతూనే ఉన్నా పలితం సూన్యం. మరి ఇన్ని చర్యలు తీసుకుంటున్న గేటెడ్ కమ్యూనిటిల పరిస్థితే ఇలా ఉంటే ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న రాఘవేంద్ర కాలని, కైత్లాపూర్, సప్దార్ నగర్, బాలాజీనగర్, అల్లాపూర్, సేవాలాల్ నగర్ లాంటి ఎన్నో కాలనీల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది దోమల తో దయచేసి అధికారులు నాయకులు చొరవ తీసుకుని చెరువుల ను అభివృద్ధి చేయించి మురికి నీరు నిల్వ లేకుండా చేయిస్తే బాగుంటుంది. మున్ముందు ఈ చెరువుల చుట్టుపక్కల అన్ని 25/30 అంతస్తుల నివాస సముదాయాలే రానున్నాయి. ప్రధానమైన అసౌకర్యం దోమల వలన సాయంకాలం నోరు తెరిచి మాట్లాడే పరిస్థితి కూడా లేదు. ముఖ్యంగా గెటెడ్ కమ్యూనిటీలలో అందమైన పార్కులు ఉంటాయి కానీ సాయంత్రం అయ్యేసరికి కిందకు దిగులేని పరిస్థితి ఇంట్లోనే దోమల బ్యాట్లతో షెటిల్ అడుకుంటున్నారు.ఇప్పుడు ఐడీపీఎల్ లో జరుగుతున్న నిర్మాణాల వలన మూడు నాలుగు సంవత్సరాలలో మరో హౌసింగ్ బోర్డు కాలనీలా బాలాజీ నగర్, కైతలాపూర్ ప్రాంతాల్లో తయారవుతుంది వేల సంఖ్యలో కుటుంబాలు ప్రభుత్వం అనుమతులిచ్చిన నివాస సముదాయాలో కోట్లు వెచ్చించి కోనుగోలు చేస్తున్నారు వారికి ఇంకా తెలియదు ఈ దారుణమైన దోమల దండయాత్ర గమనించి తగు చర్యలు తీసుకోవాలని రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ మాజీ అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి మరియు సైబర్ సిటి కమ్యూనిటీల సొసైటీ నివాసితులు సంవినయంగా అధికారుల నాయకులకు మనవి చేశారు.



## ఆర్కిటెక్చర్ కోర్సు, కెరీర్ అవకాశాలపై అవగాహన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఆర్కిటెక్చర్ విద్య, కెరీర్ అవకాశాల గురించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు పలు ఔట్ రీచ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. మదీనగూడలోని జెన్ సిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చరల్ మోడల్స్, డ్రాయింగులు, ముఖాముఖి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే ఆచరణాత్మక, సృజనాత్మక అన్వేషణను ప్రోత్సహించే మండల ఆర్ట్ వర్కుషాపును కూడా నిర్వహించారు. మొత్తం 168 మంది జెన్ సిస్ విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత, శ్రీ స్వామినారాయణ గురుకుల్ నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు, శ్రీ చైతన్య బాలురు (వివిధ సెషన్లలో 300, 500, 300 మంది), బాలికల (855 మంది) కోసం వరుస ఔట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ అభవాలను, ఆర్కిటెక్చర్ విద్యపై ఆచరణాత్మక అవగాహనను, డిజైన్ ఆలోచనను పెంపొందించడంతో పాటు విభిన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు ఆర్.అభిషేక్ కుమార్ సింగ్, ఆర్.స్నిగ్ధరాయ్ సమన్వయం చేశారు. ఇవన్నీ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క విద్యాపరమైన అవగాహన, కెరీర్ మార్గదర్శనం పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం, అనంతరం బాకీ కార్డుల పంపిణీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని చీ= ఫంక్షన్ హాల్, జిన్నారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉధ్యమకారుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ సాయి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయం వైపు నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని, పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వవలసిన హామీల బాకీ కార్డులను ప్రతి వార్డు వరకు తీసుకెళ్లి అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు సి.జీ.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, స్థానిక ఇన్‌చార్జులు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ముంబై, మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం

### నాచారంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ సంబరాలు





నాచారం (వాయిస్ టుడే):నాచారం, HMT నగర్ డివిజన్ పరిధిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ముంబై, మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘనవిజయ సంబరాలు. మహారాష్ట్ర, ముంబై మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా నాచారం, HMT నగర్ డివిజన్ పరిధిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పటాకులు, కాలుస్తూ మిఠాయిలు PANCHI సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ విజయం అవినీతి, కుటుంబ పాలకుల నిరంకుశ పాలనకు చెంపపెట్టు అని ఈ విజయం మహారాష్ట్ర తోనే ఆగదు అని రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఇది ఆరంభం మాత్రమే అని తెలిపారు. మోడీ గారు ఉన్నంత కాలం బిజెపి జెండా దేశంలో రెపరెపలాడుతుందని తెలియచేసారు. ఈదేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే అని తెలిపారు. తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా బిజెపి ఘన విజయం సాంధించి చూపిస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు రాజి రెడ్డి, రమేష్,మోర సింహారెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్, సురేందర్, శేఖర్ గుప్తా, నవీన్ చింటూ, లక్ష్మారెడ్డి, వెంకటరమణ,ప్రసాద్, క్రాంతి కుమార్, సాగర్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, అరుణ,పార్వతి, మరియు ఇతర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఝరాసంగం జనవరి 17 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండల కేంద్రంలో మకర సంక్రాంతి, కనుమ పండుగలను స్థానిక ప్రజలు గురువారం శుక్రవారాల్లో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పండుగ వాతావరణంతో గ్రామమంతా కళకళలాడింది. పల్లెటూరు సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ మహిళలు తమ ఇళ్ల ముందూ రంగురంగుల ముగ్గులు వేసి పండుగ అందాన్ని మరింత పెంచారు. దేవాలయాల్లో పెద్దలు, చిన్నలు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ శ్రేయస్సు, గ్రామ కోసం ప్రార్థనలు చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు ఆనందోత్సాహాల మధ్య పండుగను సంప్రదాయపూర్వకంగా జరుపుకున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సిఎస్ఆర్ సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 17బీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ బృంద సభ్యులు శనివారం జిల్లాలోని పలు పాఠశాలలు భవిత కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలంలోని భవిత కేంద్రం కోయ గట్టు పాఠశాలలను పరిశీలించారు. కోయ గట్టు పాఠశాల వద్ద కౌజు పిట్టల పెంపకం ద్వారా ఒక సాధారణ వ్యక్తికి వచ్చే ఆదాయం, ఉపాధి అవకాశాలపై జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్ బృంద సభ్యులకు వివరించారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బృంద సభ్యులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ సంస్థల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ పర్యటనలో సిఎస్ఆర్ బృంద సభ్యులు కోటా లక్ష్మీనరసింహ, రఘు, సుమంత్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె సైదులు, ఎన్ సతీష్ కుమార్, పాల్వంచ మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జయ ప్రకాష్ నారాయణ కళాశాలలో ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



మహబూబ్నగర్ జిల్లా జనవరి 17 ((వాయిస్ టుడే) : పాలమూరు పట్టణ కేంద్రంలోని జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాలలో జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాలు ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల చైర్మన్ కే.ఎస్. రవికుమార్ అధ్యక్షతన జరిగింది.ఆధ్యాత్మిక, సమాజానికి విశిష్ట సేవలు అందించిన పోతుల రామిరెడ్డి, గద్వాల చంద్రశేఖర్ రావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర మాజీమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత జైపాల్ రెడ పాలమూరు జిల్లా కేంద్రంలోని జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాలలో జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాలు ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల చైర్మన్ కే.ఎస్. రవికుమార్ అధ్యక్షతన జరిగింది.ఆధ్యాత్మిక, సమాజానికి విశిష్ట సేవలు అందించిన పోతుల రామిరెడ్డి, గద్వాల చంద్రశేఖర్ రావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల్లా కొత్వాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాలను ప్రధాన కార్యక్రమం చేయడం శుభ పరిమాణం అన్నారు.అంగవైకల్యం అధిగమించి ఆత్మవిశ్వాసంతో ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బాద్మీ శివకుమార్, సూదిని రాంరెడ్డి శివకుమార్ రాజేందర్రెడ్డి సాయిరెడ్డి వారి సేవలను స్మరించుకున్నారు కళాశాల అధ్యాపకులు తదితరు పెద్దలు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం అండగా ఉంటుంది

**రైల్వే సంఘ్ నేతలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**డైరీ ఆవిష్కరణకు ఆహ్వానించిన రైల్వే సంఘ్ నేతలు**

కాజీపేట, వాయిస్ టుడే: రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత ఉద్యోగులు సంఘ్ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగులు,సంఘ్ నాయకులు ఎమ్మెల్యే నాయిని ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే సంఘ్ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సి హెచ్ సి ఆసుపత్రిలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్

**జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో ప్రసూతి వైద్యులనీ నియమించి జిల్లా సేవలు అందిస్తున్న జిల్లా టీవీవీపీ అధికారులు**

**ఆసుపత్రి పురోగతిపై హర్షం వ్యక్తం చేసిన ఎం ఎల్ ఏ పాయం, జిల్లా కలెక్టర్ డీసీ హెచ్ ఎస్ స్థానిక ప్రజలు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 17 : శనివారం బుర్గంపాడు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు. సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవశీ కోసం చేరగా పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి నేడు సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.

గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతం లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడం తో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతి ని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

**మెరుగైన సేవలు అందించేందుకు కృషి**

**– ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు**

గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని,ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచడానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరంతర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు తెలిపారు.

**సేవలు మరింత విస్తృతం చేస్తాం**

**– డీసీ ఎచ్ ఎస్ రవి బాబు**


ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ,ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ,పద్మ,జ్యోతి, నర్సింహ , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డి సి హెచ్ ఎస్ డా రవి బాబు సిబ్బంది ని అభినందించారు.



## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

హుజూర్ నగర్ జనవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలోని స్థానిక అమరవీరుల భవనం లో నందు జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ లో పోరాటం చేస్తారని, వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గంపై ఒత్తిడి తీసుకువచ్చి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా సుపరిపాలన కమ్యూనిస్టులు అందిస్తారని అన్నారు. గతంలో సిపిఎం తరపున ఎన్నికైన కౌన్సిలర్ లు నీతిగా, నిజాయితీగా పాలన కొనసాగించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక పార్టీలను కలుపుకొని,5 మున్సిపాలిటీలలో పోటీ చేస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన,ఈ సమావేశంలో , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు , జిల్లా కమిటీ సభ్యులు ఒట్టేపు సైదులు, దుగ్గి బ్రహ్మ, పాండు నాయక్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, బాలు నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం, శీను,రేపాకుల మురళి, తురక వీరయ్య,చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ జిల్లా నాయకుడు పాశశీ వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పాశం వీరబాబు,మీసాల వీరబాబు,పంగా వెంకటి, దుగ్గి వేణు,ఇంటి తిరపయ్య, చింతకాయల మల్లయ్య,ఉప్పతల్ల గోవిందుపాల్గొన్నారు.




## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రిజర్వేషన్లు ఖరారు

కరీంనగర్,జనవరి17(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల రిజర్వేషన్ ఖరారు చేశారు. మొత్తం కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉండగా 17 డివిజన్లు జనరల్ గా,11 డివిజన్లు జనరల్ మహిళలు,13 డివిజన్లు బీసీ జనరల్, 12 డివిజన్లు బీసీ మహిళ, 3 డివిజన్లు ఎస్సీ జనరల్,4 ఎస్సీ మహిళ,ఒకటి ఎస్టీ జనరల్ గా ఖరారు చేశారు.

## అమ్మవారి పేట జాతర పనులు పరిశీలించిన ధర్మకర్తలు



వరంగల్( వాయిస్ టుడే) జనవరి 17 : వరంగల్ నగర సమీపంలోని అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం జాతర ఉత్సవ కమిటీ ధర్మకర్తలు పరిశీలించారు. ముందుగా అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రస్తుతం జాతర వద్ద జరుగుతున్న శానిటేషన్ పనులను గమనించారు.

జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సేవలు అందించే విధంగా స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సహకారంతో అన్ని శాఖల సమన్వయంతో జాతర పనులను చూస్తునట్లు జాతర కమిటీ ధర్మకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి నాగరాజు, బైరి హరినాథ్, ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి సంతోష్, చింతా ప్రకాష్, రాధారపు స్వామి, నక్క కొమురెల్లి యాదవ్, చీమల రాజ్ కుమార్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## పరకాల మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**రిజర్వేషన్ల డ్రా తీసిన కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్,2వ వార్డు జనరల్ మహిళ,3వ వార్డు బీసీ మహిళ,4వ వార్డు ఎస్సీ మహిళ,5వ వార్డు బీసీ మహిళ,6వ వార్డు జనరల్ మహిళ,7వ వార్డు అన్ రిజర్వుడ్,వార్డు అన్ రిజర్వుడ్,9వ వార్డు అన్ రిజర్వుడ్,10వ వార్డు జనరల్ మహిళ,11వ వార్డు ఎస్సీ జనరల్,12వ వార్డు జనరల్ మహిళ,13వ వార్డు జనరల్ మహిళ,14వ జనరల్ మహిళ,15వ వార్డు బీసీ జనరల్,16వ వార్డు బీసీ జనరల్,17వ వార్డు ఎస్సీ మహిళా,18వ వార్డు జనరల్ మహిళ,19వ వార్డు ఎస్సీ జనరల్,20వ వార్డు ఎస్టీ జనరల్,21వ వార్డు ఎస్సీ జనరల్,22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు,ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి,పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి శ్రీనివాసరావు,ఆర్పి జయంత్ లాల్,ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్,సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

కరీంనగర్,జనవరి 17(వాయిస్ టుడే): నగరంలోని 42వ డివిజన్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గంద్ర రఘునాథరావు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు,బోనాల శ్రీకాంత్,గందే మహేష్,దిండిగాల మహేష్,ఎడ్ల అశోక్,వాల రమణారావు,నాంపల్లి శ్రీనివాస్,నాయకులు సుంకిశాల సంపత్ రావు,జువ్వాడి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

# అవినీతి కవలలుగా ప్రజల కష్టాన్ని దోచుకున్న బిజేపీ, బిఆర్ఎస్

## బిఆర్ఎస్ పాలకవర్గంలో అవినీతికి పాల్పడిన నేతలు మరో అవతారంలో బిజెపిలోకి వెళ్తున్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది

## డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, జనవరి17(వాయిస్ టుడే): రాజోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిసి తమ సత్తా చాటుతామని డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ధీమా వ్యక్తం చేశారు.కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి చైర్మన్, మేయర్ స్థానాలకు రిజర్వేషన్ స్థానాలను ప్రకటించారని కావున కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఉన్న అన్ని మున్సిపాలిటీలలో 90శాతం పైగా మేం గెలుచు కోబోతున్నాము.గ్రామపంచాయతీ ఎన్నికలు తీసుకున్నట్టు ఉంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పార్టీ డైరెక్ట్ సింబల్ లేనప్పటికీ కూడా గ్రామాల్లో 70శాతానికి పైగా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది.రేపు జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా 90 శాతానికి తగ్గకుండా మెజార్టీ మున్సిపాలిటీలు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది. వాళ్ళిద్దరు కలిసిన బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకున్నా,పరోక్షంగా పొత్తు పెట్టుకున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ను దెబ్బతీయాలంటే ఆ రెండు పార్టీల మధ్య ఒక రహస్య ఒప్పందం ఉంది.దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి అందరికీ తెలుసు. రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రతి పేదోడికి 200 యూనిట్ల లోపం ఉచిత కరెంటు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, గత పది సంవత్సరాల్లో బి ఆర్ఎస్ చేయలేనటువంటి ఏ గ్రామంలో గాని ఏ ఒక్క పేదోడికి మా ప్రభుత్వము వచ్చిన సంవత్సర కాలంలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇచ్చి వాళ్ళ కడుపు నింపుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.బిఆర్ఎస్ నేతలు గందరగోళంలో ఉన్నారు తప్ప ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు ఒక ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. సంతోషంగా లేనిది కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర సంపాదనను వేల కోట్లు లక్షల కోట్ల దోపిడీ చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ విధంగా దోచుకున్నారు ఏ విధంగా విలాస జీవితాన్ని అనుభవించారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు.నగరాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది,రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మీరందరూ చూస్తున్నారు. స్మార్ట్ సిటీ సేఫ్ సిటీగా ఉండాలంటే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ సమావేశంలో నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మేనేని రాజనర్సింగారావు, ముద్దం తిరుపతి, ముద్దసాని రంగన్న, బానోతు శ్రవణ్ నాయక్,కొర్వి అరుణ్ కుమార్, రామిడి రాజిరెడ్డి,సురేందర్ రెడ్డి, లింగంపల్లి బాబు,ముద్దం తిరుపతి, కుంభాల రాజ్ కుమార్, సిరికొండ శివప్రసాద్,నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్,ఇరుమళ్ళ మల్లేశం, ఇమ్రాన్,పెంట శేఖర్,పర్వత మల్లేశం, అందశంకర్,దీకొండ శేఖర్, బత్తుల రాజకుమార్, మంద మహేష్, సత్తినేని శ్రీకాంత్, దుబాసి కుమార్ పాల్గొన్నారు.




# జాగ్రత్తగా వాహనం నడపాలి

## జీవితం విలువైంది.. అజాగ్రత్త వద్దు..

## సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత

కాజీపేట, వాయిస్ టుడే: ప్రతి వాహనదారుడు తన జీవితం చాలా విలువైనదని గుర్తించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలలో అరైవ్ అలైవ్నెస్ పేరిట విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీపీ దార కవిత మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల దేశం పెద్ద సంఖ్యలో యువతను కోల్పోతోందని డీసీపీ ఆవేదన వ్యక్తం చేశారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయని డీసీపీ పేర్కొన్నారు. రహదారి భద్రత విషయంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ గౌరవించడం ద్వారా ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని స్పష్టం చేశారు. అనంతరం డీసీపీ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు,ఏసీపీ సత్యనారాయణ,కాజీపేట ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ వెంకన్న,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులుపాల్గొన్నారు.

# ఎం పి ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ ఆధ్వర్యంలో రామాంతపూర్ చిన్న చెరువు వద్ద నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులో మానసిక ఉల్లాసం తో పాటు ఉత్సాహం నింపడానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు రఫిక్ ని అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.గత ప్రభుత్వం లో 10 ఏండ్లలో పాలకులు క్రీడలను నిర్వీర్యం చేశారని పరమేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

ప్రజా ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడా కారులను అంతర్జాతీయ స్థాయి దాకా తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీ ని తీసుకువచ్చారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో ప్రతి క్రీడాకారుడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మొహ్మద్ తోఫిక్,మహమ్మద్ రఫీక్ ఆకారపు అరుణ్,కంది శ్రవణ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,నామ్ రాజిరెడ్డి,అంగాల సందీప్ పూస సత్తయ్య గంగపుత్ర భాస్కర్ మొగిలి లింగం. బుల్లెట్ అశోక్.సందీప్. భాస్కర్. మీట్టు. జిల్లు. సత్తిరెడ్డి.వజీర్ బాబా సాయి. శాగా శ్రీధర్. అంబికా మహేష్ సూర్య.ఐకాన్ మధు. స్వామి.మొహమ్మద్ జాంగిర్. చిన్న.కాషామల్లా శంకర్, కిషోర్. గాదె రఘు. పాషా. నర్సింగరావు. నయీమ్.రవి.పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంపై బీజేపీ బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా?

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్

## గంగుల,బండి కరీంనగర్‌కు చేసింది తక్కువ ప్రచారం ఎక్కువ

## సవాల్ విసిరిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, జనవరి17(వాయిస్ టుడే): కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిజేపీ బీఆర్ఎస్ లు చేసిన అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ప్రజా ధనం దుర్వినియోగం ఎక్కువ అని,ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సుడా ఛైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో బిజేపీ,బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్,మాజీ మంత్రి,స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు సోషల్ మీడియాలో పబ్లిసిటీ,మీడియాలో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్యలు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు.కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసిరకంగా, పద్ధతి, ప్లాన్ లేకుండా చేశారని,ఐదు లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని,పెద్దరోడ్లను కుదించారని అన్నారు.పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయలేదని అన్నారు.కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు.డ్రైనేజీలకు,రోడ్ల పునరుద్ధరణకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే కాంగ్రెస్ ఏమీ చేయలేదని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు.ఆర్టీసీ వర్క్ షాప్,టూటౌన్ పోలీస్ స్టేషన్,రాంనగర్ బస్ స్టాప్ వద్ద నీళ్లు నిలవకుండా కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.నగర బ్యూటిఫికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కొత్తగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇలా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే రూపాయి కూడా పెట్టలేదంటారా? మీలాగా పబ్లిసిటీ పిచ్చిలో మేం పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము అభివృద్ధి చేసుకుంటూ పోతున్నాం.ప్రజలకు జవాబు దారితనంగా ఉంటామన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు పరస్తున్న రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధి దారుల వద్దకు వెళ్లి మద్దతు కోరుతామని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓటు అడుగుతామని అన్నారు. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ఎండి తాజ్, పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య, మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి, ముల్కల యోన,బషీర్,భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య పాల్గొన్నారు.



# సర్పంచుల ఫోరం చైర్మన్ గూడెల్లిని సన్మానించిన కవ్వంపల్లి

తిమ్మాపూర్,జనవరి 17(వాయిస్ టుడే): బెజ్జంకి మండల సర్పంచుల ఫోరం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గూడెల్లి శ్రీకాంత్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బెజ్జంకి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచుల సమావేశంలో గూడెం గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ ను సర్పంచుల ఫోరం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, శ్రీకాంత్ కు ఎమ్మెల్యే శాలువా కప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గె దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, శానగొండ శ్రావణ్ కుమార్, సర్పంచులు బైర మానస, ముక్కిస కవిత, గాజె రవళి, జెట్టి రమేశ్,ఎర్రాల జానకి ,పులి రమేశ్,ఎలా విజయ, జంగిలి లక్ష్మి, గుర్రాల అనురాధ, గండికోట సురేష్, శానగొండ స్వరూప,ఇంగల లక్ష్మణ్, సింగిరెడ్డి రాజిరెడ్డి, కర్రావుల స్వప్న పాల్గొన్నారు.



# ప్రతీ బూత్‌ను పటిష్టం చేయండి

## జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి.

కరీంనగర్ రూరల్,జనవరి 17(వాయిస్ టుడే): ప్రతీ బూత్ ను పటిష్టపర్చేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి సూచించారు.బూత్ నిర్మాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా కొత్తపల్లిలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన సూచనల మేరకు ప్రతీ బూత్ లో 12 మందితో కమిటీ ని ఏర్పర్చే విదంగా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. బిఎల్ఏ 2 ను తప్పకుండా నియమించాలని తెలిపారు.ఇప్పటికే కమిటీ నియామకమైనట్లయితే అట్టి కమిటీ ని పునఃపరిశీలన చేయాలని అధ్యక్షులతో పేర్కొన్నారు.ప్రతీ బూత్ లో 6 కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 20 నుండి 25 వరకు బూత్ నిర్మాన్ అభియాన్ ను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ అందె శేఖర్,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్, కోశాధికారి పిస్క క్రిష్ణకిషోర్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్సులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,జంగ సునీల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్,కామెర వెంకటేష్,మహేష్,ప్రవీణ్, సుగుణాకర్,శ్రీనివాస్,మల్లేశం పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్

## కష్టపడండి అవకాశాలు వాటంతట అవే వస్తాయి

## పట్టణంలో కోలాహలంగా యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్

హుజురాబాద్ జనవరి 17 (వాయిస్ టుడే): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సరైన అవకాశాలు లభిస్తున్నాయని,యూత్ కాంగ్రెస్ లో గతంలో పని చేసినవాళ్లు మంచి పదవుల్లోకి వెళ్లారని హుజురాబాద్ లో కూడా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో హుజురాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్ కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ,అంబేద్కర్ విగాహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని,హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ రోషిణి,ఉపాధ్యక్షుడు థామస్,జిల్లా ఇంచార్జి జవహర్,జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,5 మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మానకొండూర్,జనవరి17(వాయిస్ టుడే):శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్రస్వామి వారి జాతర పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఏ.సుధాకర్, ఆలయ అర్చకులు శేషం మురళీధరస్వామి,ధర్మకర్తలు రామగిరి తిరుమల,ఎం.లక్ష్మణరావు, మీస రవీందర్,తాడిచెర్ల తిరుపతి, కె.రత్నం,ఎడ్ల తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్,హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,పార్టీ నాయకులు తాడిచర్ల తిరుపతి, కవ్వ పద్మ,గట్టు తిరుపతి,గొట్టె మధు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 18 జనవరి 2026



## పేదలకు అండ కాంగ్రెస్ పార్టీ జెండా

**– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి పట్టణం 30వ వార్డులో ఇందిరమ్మ నూతన గృహలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద వానికి సొంత ఇళ్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. పేద ప్రజల ముఖాలలో చిరునవ్వు చూడలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.అది సొంత ఇంటి తో నెరవేరుతుందని ఆయన అన్నారు.



## ఎండోమెంట్ కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ సమస్యకు పరిష్కారం

**– రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– రామంతపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ సమస్యకు పరిష్కారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఎండోమెంట్ కాలనీలో కొద్ది రోజులుగా కొనసాగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ సమస్యకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది.ఎండోమెంట్ కాలనీలోని న్యూ గోకులెనగర్ ప్రాంతంతో పాటు పరిసర కాలనీల్లో వర్షపు నీటి కాలువ సక్రమంగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ సుమారు రూ.7 లక్షల వ్యయంతో వర్షపు నీటి కాలువ పునరుద్ధరణ పనులను చేపట్టించారు. ఈ కాలువ పనుల పూర్తి కావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తగ్గి కాలనీవాసులకు ఎంతో ఉపశమనం కలిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు ఏఈ శ్వేత, మహేందర్, కాలనీవాసులు ప్రహ్లాద్ గౌడ్, సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి–17 వాయిస్ టుడే: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐపీఎస్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ నెల పదవ తేదీన ఎన్టీపీసీ జ్యోతి నగర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అండర్ ఎనిమిది సంవత్సరాల విభాగంలో రన్నింగ్,లాంగ్ జంప్ పోటీల్లో అద్విత మాన్వి, అండర్ పది సంవత్సరాల విభాగంలో లాంగ్ జంప్‌లో బొల్లి దేవాన్ష్, అండర్ పద్నాలుగు సంవత్సరాల విభాగంలో రన్నింగ్ పోటీలో మాటేటి సంప్రీత్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల పద్దెనిమిది న ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, క్రమశిక్షణ, కఠిన సాధన ముఖ్య కారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మరింత ప్రతిష్ఠ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

కొత్తగూడెం : మతిస్థిమితం లేని (19) ఏళ్ల యువతిపై అత్యాచారం జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సీఐ ప్రతాప్ శనివారం తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన మతిస్థిమితం లేని ఓ యువతి కిరాణ దుకాణాలకు అప్పుడప్పుడు వెళ్లి తిను బండరాలు కొనుగోలు చేసి తింటూ ఉండేది. అదే క్రమంలో ఈ నెల 16న రోడ్డుపైకి వచ్చిన ఆమెను అదే ప్రాంతానికి చెందిన కూలీ పనులు చేసుకునే చింతల హరికృష్ణ అలియాస్ హరి అనే వ్యక్తి గమనించాడు. ఆమెను మాటల్లో పెట్టి పాత ఇందిరమ్మ గృహాలవైపు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ మేరకు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తరలించారు.



# 200 కోట్లతో ట్రిబుల్ ఐటీ భూమి పూజ శ్రీకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్నగర్ జిల్లా ( వాయిస్ టుడే ప్రతినిధి ) జనవరి 17: పాలమూరు విద్యార్థులు కృషి తో అందుకు కష్టపడే అలవర్చుకోవాలి. భాషను, జ్ఞానాన్ని పెంచుకోవడానికి చిత్తశుద్ధితో పనిచేయాలి. మీలోని నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన విద్య మిమ్మల్ని సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుంది.అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. మహ మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ( ట్రిబుల్ ఐటీ) కి భూమిపూజ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తావించిన అంశాలపై సీఎం స్పందించి, విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ టాప్ ప్రాధాన్యంగా పెట్టుకున్నాం. అందుకే ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంలర్స్ (ఏటీసీ)లను ఏర్పాటు చేస్తున్నాం. మహబూబ్‌నగర్ జిల్లాలో ఐఐఐటీతో పాటు ఇంజినీరింగ్, లా, మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నాం. యూపీఎస్సీ (సివిల్స్) రాసేవారిని ప్రోత్సహించేందుకు మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన యువతకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం.



ఇవన్నీ ప్రపంచంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో చేస్తున్నాం. ఎంత ఎదిగినా కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరవకండి. రేపటి మీ భవిష్యత్తు చదువుపైనే ఆధారపడి ఉంది.25 ఏళ్ల వరకు కష్టపడి చదువుకోండి.చదువు మీకు సమాజంలో గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. దేశంలో ఏ మూలకు వెళ్లినా తెలంగాణకు గుర్తింపు, గౌరవం తీసుకురావాలి. లక్ష్యాన్ని సాధించి సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమీందార్లు, జాగీర్దార్ల వద్ద ఉన్న భూములను తీసుకుని భూమిలేని నిరుపేదలకు అసైన్‌మెంట్ లేదా పోడు భూముల పట్టాలను ఇచ్చారు. పేదలకు పంచేందుకు ఇప్పుడు భూములు లేవు. ఇళ్ల పట్టాలు ఇవ్వాలంటేనే కష్టమైన పనిగా మారింది. ప్రభుత్వం ఇవ్వగలిగింది విద్య మాత్రమే. విద్య ఒక్కటే మీ జీవితాన్ని మార్చగలదు. అభివృద్ధి చెందిన పౌరులుగా నిలదొక్కుకోగలుగుతారు. అందుకే ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది.

మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు, హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించగా,75 ఏళ్ల తర్వాత మళ్లీ జిల్లాకు అవకాశం వచ్చింది. 2006లో జిల్లా పరిషత్ సభ్యుడి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా చట్టసభల్లో పనిచేసిన నాకు పెద్దల సహకారంతో ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశం లభించింది.."అని వివరిస్తూ, భూమిపూజ చేసుకున్న ఐఐఐటీ భవన నిర్మాణాన్ని ఏడాది కాలంలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి స్పందించడానికి ముందు పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి తొణుకు బెనుకు లేకుండా అద్భుతంగా మాట్లాడారు. 200 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ ఐఐఐటీ భూమిపూజ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ , జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ఎంపీలు మల్లు రవి , డీకే అరుణ , ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే, జి మధుసూదన్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో గట్టేపల్లి విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి–17 వాయిస్ టుడే : రామగుండం ఎన్ టి పి సి జ్యోతి నగర్ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు హఫ్సా పద్నాలుగు సంవత్సరాల రన్నింగ్ విభాగంలోఅల్ఫియా పన్నెండు సంవత్సరాలు షార్ట్ పుట్ విభాగంలో ఎంపిక కావడం జరిగింది.ఈ విద్యార్థులు ఈ నెల పద్దెనిమిదవ తేదీన ఆదిలాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులను హై స్కూల్ హెడ్మాస్టర్, వి, అన్నపూర్ణ , ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్, విజయేందర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## ట్రాలీ ఆటో బోల్తా.. ఏడుగురి పరిస్థితి విషమం

పాల్వంచ పట్టణం: పాల్వంచ మండలం బసవతారకకాలనీ వద్ద భక్తులను తరలిస్తున్న ఓ ట్రాలీ ఆటో అదుపుతప్పి శనివారం రాత్రి బోల్తా పడిన ఘటనలో 22 మందికి గాయాలవగా ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. బసవతారకకాలనీ గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. సుజాతనగర్ మండలం నరసింహసాగర్ గ్రామానికి చెందిన సుమారు 25 మంది ఓ ట్రాలీ ఆటోలో భద్రాచలం బయలుదేరారు. వీరంతా అయ్యప్ప మాల విరమణకు వెళున్నారు. బసవతారక కాలనీ సమీపంలోకి రాగానే మలుపు వద్ద ట్రాలీ ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలవగా పరిస్థితి విషమంగా ఉంది. 13 మందికి గాయాలయ్యాయి. గోగులోతు పారియా, చిన్నా, మన్నా, భూక్యా బుల్లి, భూక్యా రవీందర్, ప్రసాద్, సంధ్య, పద్మ, చరణ్, హరీశ్, మూడేళ్ల సాయి కీర్తన, బాలాజీ, సాన్వి ఉన్నారు. అనిత పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కొత్తగూడెంలోని ఆస్పత్రిలో చేర్పించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## అందరి సహకారంతో ఖోఖో పోటీలు విజయవంతం

**పత్రికా విలేకరులకు,మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు**

**ఖోఖో ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



కాజీపేట, వాయిస్ టుడే: అందరి సహకారంతోనే సీనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేశామని ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలానే క్రీడల అభివృద్ధికి మీ అందరి సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. 58వ జాతీయ స్థాయి సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఐదు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా కాజీపేటలోని రాఘవ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఖోఖో పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో తమ అమూల్యమైన సహకారాన్ని అందించిన పత్రికా సోదరులకు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా పోటీలకు విశేష ప్రచారం కల్పించి,క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. అలాగే పోటీల నిర్వహణకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి శాంతియుత వాతావరణంలో పోటీలు జరగడానికి సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రాఘవ రెడ్డి తెలియజేశారు.